బెంగళూరు బిజినెస్ కారిడార్‌కు మంత్రివర్గం ఆమోదం 5

మార్కెట్లకు దీపావళి శోభ
● కొనుగోళ్లతో దుకాణాలు కిటకిట
● రకరకాల దీపాలు..



అందరికీ.. అందలం

● మంత్రివర్గంలో 32 మంది.. కేబినెట్ హోదా మాత్రం 76 మందికి.. ● డైరెక్టర్లు, ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లకూ అవే సౌకర్యాలు
● ఎన్నడూ లేనంతగా అధిక సంఖ్యలో.. ● రూ.కోట్ల ప్రజాధనం వృథా ● అడ్డుకోవాలని హైకోర్టులో ఓ ప్రజాసంఘం పిల్

బెంగళూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రజాధనాన్ని వృథా చేస్తున్నా అడిగేవారు లేరు. అర్హత లేకున్నా అందరూ హోదా అనుభవిస్తున్నారు. మన కోసం పనిచేశాడు గుర్తింపు ఇవ్వాల్సిందే... ఇదే అన్ని రాజకీయ పార్టీల సిద్ధాంతంగా మారిపోతోంది. మంత్రులకంటే కేబినెట్ హోదా కల్గినవారే అధికంగా తయారయ్యారు. ఇదంతా రాజకీయ ఉపాధి, సమాజంలో గొప్పలకు పోవడమే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని రాజకీయ పార్టీలది ఇదే విధానం అవుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 32మంది మంత్రులు ఉన్నారు. వీరికంటే కేబినెట్ హోదా కల్గినవారు ఏకంగా 76మంది ఉన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో 34మంది మంత్రులకు అవకాశం ఉంది. రెండున్నరేళ్ల ప్రభుత్వంలో అవినీతి ఆరోపణలతో నాగేంద్ర మంత్రి పదవిని కోల్పోగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన ఓటు చౌర్యం ఆరోపణలపై వ్యాఖ్యలు చేశారనే కారణంతో రాజణ్ణను మంత్రి పదవినుంచి ఉద్వాసన పలికారు. దీంతో కేబినెట్‌లో 32మంది ఉన్నారు.

పార్టీ కోసం పని చేశారని..

బోర్డులు, కార్పొరేషన్ల ఛైర్మన్లతోపాటు వైస్‌ఛైర్మన్‌లకు కూడా కేబినెట్ హోదాను కల్పిస్తున్నారు. సాధారణంగా మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా, సహాయమంత్రి అనేది ఉండాల్సి ఉంది. కానీ పార్టీకోసం ఎంతో కాలంగా కష్టపడ్డారని, ఎంతో వ్యయప్రయాసలకు సిద్ధంగా ఉన్నారని భవిష్యత్తులోనూ పార్టీకి కీలకంగా ఉంటారని ఎక్కువమందికి మంత్రివర్గ హోదాలు కల్పిస్తున్నారు. ఇదంతా బాగానే ఉన్నా ఒక్కొక్కరికి ఏకంగా రూ.10 లక్షల దాకా నెలసరి ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. ఏటా బడ్జెట్ సందర్భంలో విలాసవంతమైన ఖర్చులు తగ్గిస్తామని, సంక్షేమం, అభివృద్ధికి పాటుపడతామని గొప్పలు చెబుతారు. తీరా అమలు చేసే సమయానికి మాత్రం ఎవరికివారుగా అందలం ఎక్కిస్తుంటారు. ప్రజలకు గ్యారెంటీలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకొనే ప్రభుత్వం పార్టీ వర్గాలకు రాజకీయ ఉపాధి గ్యారెంటీగా ఇలాంటి హోదాలు కట్టబెడుతున్నట్లు అవుతోంది. 2023లో శాసనసభ, విధానపరిషత్ చీఫ్ విప్‌లకు మంత్రి హోదా ప్రక్రియ ప్రారంభమైంది. అంతకు ముందు చీఫ్ విప్‌లకు మంత్రి హోదాలు ఉండేవి కాదు. కానీ కొత్తగా తెరపైకి తీసుకొచ్చారు. రాష్ట్ర వికేంద్రీకరణ ప్లానింగ్, డెవలప్‌మెంట్ కమిటీ ఉపాధ్యక్షుడు డీఆర్ పాటిల్‌కు ఇటీవలే మంత్రి హోదా కల్పించారు. సాధారణంగా కేబినెట్‌లోకి తీసుకునే ముందే వారి అర్హతలు, పార్టీలో పనిచేసిన విధానం, అనుభవంతోపాటు ఏ శాఖ ద్వారా అయితే సమన్వయ పరుస్తారనే అంచనా వేసి, వారి ఆలోచనలకు తగ్గట్టుగా కేటాయింపులు చేస్తారు. రాష్ట్రంలో 224 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. 113మంది ఎమ్మెల్యేలు ఏ పార్టీ వారైతే ప్రభుత్వం వారిదే అవుతుంది. కానీ కేబినెట్‌లో 34 మందికి మాత్రమే చేర్చుకునే వెసలుబాటు ఉంటుంది. మూడునాలుగేళ్లుగా పూర్తిస్థాయిలో కేబినెట్ సమకూర్చుకోలేదు. దీంతో ఆశావహులు ఎప్పుడు పడితే అప్పుడు చలో ఢిల్లీ అనేవారు. అధిష్ఠానం ముఖ్యులను ప్రసన్నం చేసుకుని కేబినెట్‌లో చేరేందుకు ప్రయత్నించేవారు. ప్రస్తుత సిద్దరామయ్య కేబినెట్‌లో 34మందిని ఒకేసారి భర్తీ చేశారు. తద్వారా దీంతో కొత్తగా చేరేందుకు అవకాశం లేకపోయింది. ఎమ్మెల్యేలకు కీలకమైన బోర్డులు, కార్పొరేషన్లలో అవకాశం కల్పించి కేబినెట్ హోదా ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వంలోనూ 72మందికి హోదా ఉండగా ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో 76కు పెరిగింది. రాజ్యాంగం విధానం 161(ఏ)ను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా కేబినెట్ హోదా కల్పిస్తున్నారు. ప్రభుత్వానికి ఆర్థికభారం కేబినెట్ హోదాల మంత్రుల రూపంలో జరుగుతోందని, అటువంటి హోదాలను రద్దు చేయాలని ఇటీవలే హైకోర్టులో ఓ ప్రజాసంఘం ఆధ్వర్యంలో పిల్ దాఖలైంది.

ఎప్పుడూ లేనంతగా..

ప్రస్తుతం రాష్ట్రంలో కేబినెట్ హోదాలో కల్గినవారిది ఒక జంబోజెట్‌లాగా మారింది. గత బీజేపీ, అంతకుముందు జేడీఎస్- కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంలోనూ 70మంది దాకా ఉండేవారు. ముఖ్యమంత్రి, మంత్రులు (కేబినెట్ హోదా), సహాయమంత్రులు, శాసనసభ స్పీకర్, పరిషత్ సభాపతి, చీఫ్‌విప్‌లకు వేతనాలు పెంచుకుంటూ ఇటీవల ఏప్రిల్‌లో శాసనసభలో బిల్లు పెట్టగా ఎటువంటి చర్చల్లేకుండానే అంగీకారం సాధ్యమైంది. కేబినెట్ మంత్రికన్నా సహాయమంత్రికి వేతనం, ఇంటి అద్దె, ఇంధనంతోపాటు కొన్నింటికి మాత్రమే తక్కువ ఉన్నా సౌలభ్యాలలో ఎటువంటి వ్యత్యాసాలు ఉండవు.

	కేబినెట్ మంత్రికి సౌకర్యాలు	సహాయమంత్రికి..
వేతనం	- రూ.1.25 లక్షలు	రూ.75వేలు
ఇంటి అద్దె	- రూ.2.50 లక్షలు	రూ.2లక్షలు
డీజిల్	- 2వేల లీటర్లు	1500 లీటర్లు
సిబ్బంది	- 12మంది	12మంది
పర్యటన ఖర్చు	-	సమానం
రోజుకు రాష్ట్రంలో	- రూ.2,500	సమానం
ఇతర ప్రాంతాలలో	- రూ.3వేలు	సమానం
డీఏ	- 40కిమీకు	సమానం
ఆతిథ్య భృతి	- ఏడాదికి 4.50 లక్షలు	సమానం
వాహన సౌకర్యం	- 26లక్షల కిమీ	సమానం
ఫర్నీచర్	- రూ.10లక్షలు	సమానం



అన్న సువిధ యోజనను ప్రారంభిస్తున్న సీఎం, డీసీఎం తదితరులు

943 టన్నుల అన్నం వృథా

● ప్రపంచ ఆహార దినోత్సవంలో సీఎం
● రాష్ట్రంలో ఇకపై బియ్యం బదులుగా ఆహార కిట్‌లు అందజేస్తామన్న ముఖ్యమంత్రి

బెంగళూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఆకలి కష్టాన్ని, అన్నం విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, బెంగళూరు నగరంలో ఏటా 943 టన్నుల అన్నం వృథా కావడం విచారకరమని సీఎం సిద్దరామయ్య అన్నారు. అన్నం వృథా చేయడమంటే అగౌరవించినట్లేనని అన్నారు. పౌర ఆహార సరఫరాల శాఖ విధానసౌధలో గురువారం ఏర్పాటు చేసిన ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కవి దరాబెంద్రే రైతులను అన్నబ్రహ్మ అని పిలిచారని, అన్నం పడేయడం, వృథా చేయడం వారిని అవమానించినట్లే నన్నారు. ఒకానొక కాలంలో మనం బియ్యం కోసం అమెరికాపై ఆధారపడ్డామని, ప్రస్తుతం విదేశాలకు ఎగుమతి చేసేంతటి ప్రగతి సాధించామన్నారు. ఆహారపదార్థాలు వృథా చేయడం విచారకరమన్నారు. బెంగళూరులో 943 టన్నుల ఆహారం వృథా అవుతోందంటే రూ.360 కోట్లు వృథా చేసినట్లే అన్నారు. అన్నం వృథా చేయడమంటే పాపమని గాంధీజీ చెప్పారన్నారు. చౌకధాన్య డిపోల ద్వారా ఒక మనిషికి 10 కేజీలు కాకుండా 5 కేజీల బియ్యానికి ప్రత్యామ్నాయంగా కిట్ రూపంలో ఇవ్వాలని నిర్ణయించామన్నారు. బీజేపీవారు ఆహారభద్రతను వ్యతిరేకించినవారన్నారు. ఇదే సందర్భంగా అన్న సువిధ యోజనను లాచనంగా ప్రారంభించారు. ఈ పథకంలో 75 ఏళ్ల పైబడినవారి అంత్యోదయ, బీపీఎల్ కార్డుదారులకు ఇంటిముంగిటే నిత్యావసరాలు అందించనున్నారు. కార్యక్రమంలో డీసీఎం డీకే శివకుమార్, పౌర ఆహార సరఫరాలశాఖ మంత్రి మునియప్ప, మంత్రి జమీర్ అహ్మద్‌తోపాటు అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో స్వదేశీ వస్తువులనే వాడాలి: ఎమ్మెల్సీ 4



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఆర్మీ అధికారులు

అగ్నివీరులు రెడీ

● విజయవంతంగా పూర్తయిన ఆరో బ్యాచ్ శిక్షణ
● ఆకట్టుకున్న వీడ్కోలు పథ సంచలనం

బెంగళూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ ఆరో బ్యాచ్‌లోని 276 మంది సైనికులకు శిక్షణ పూర్తయ్యింది. 24వారాలపాటు ట్రైనింగ్ కొనసాగింది. ప్యారాచూట్ రెజిమెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం వీడ్కోలు పథసంచలనం ఆకట్టుకుంది. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న సైనికులు కఠినమైన ప్రొబేషన్ గడువును పూర్తి చేసుకుని ఆయా విభాగాలకు చేరుకోనున్నారు. ప్యారాచూట్ రెజిమెంట్ ట్రైనింగ్ సెంటర్ కమాండెంట్ బ్రిగేడియర్ యోగేశ్ శర్మ పథసంచలనాన్ని వీక్షించారు. అగ్నివీర్‌లను ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ ఇమాన్ దారి, వఫదారి, బహద్దూరి అనే నీతిని అలవరచుకోవాలన్నారు. పథసంచలనానికి కేరళకు చెందిన అగ్నివీర్ శరత్ ఎస్ నాయర్ నేతృత్వం వహించారు. అగ్నివీర్ రిషబ్‌కుమార్ షా గిల్ పతకాన్ని గెలుపొందారు.



సాహస విన్యాసాలను ప్రదర్శిస్తున్న అగ్నివీర్‌లు

రైతుల కోసమే ధన్ ధాన్య యోజన

● ఏడు జిల్లాల్లో వ్యవసాయ ప్రాసెసింగ్ యునిట్లు ● అన్నదాత శ్రేయస్సే లక్ష్యం : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్



బళ్లారి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఇక్కడే ప్రాసెసింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేసే విదంగా కల్యాణ కర్నాటక లోని ఏడు జిల్లాలో యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రైతుల కోసం ధన్ ధాన్య యోజన ప్రారంభించామని, రైతు ప్రయోజనాలే బీజేపీ లక్ష్యం అని అన్నారు. బళ్లారి జిల్లాలో ఎండ మిరప, రాయచూరులో కందిపప్పు, విజయనగర లో చింతపండు. కొప్పళ జిల్లాలో పండ్లరసాల తయారీ ఇలా ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాట్లు మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. గురువారం బళ్లారి జిల్లా సిరుగుప్ప తాలూకా కొంచగేరి గ్రామంలో ఎంపీ నిధులతో రూ. 2.5 కోటతో ఎండమిరప ప్రాసెసింగ్ యూనిట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రతి సారీ రైతులకు అదనంగా నిధులు ఇచ్చేలా ప్రధాన మంత్రి సూచించేవారన్నారు. ప్రధాన మంత్రి కి రైతులపట్ట చాలా శ్రద్ధ వుందని అన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు పండించే పంటలకు ధర పలికినప్పుడు రైతులుకు లాభం అన్నారు. అందుకే ప్రధాన మంత్రి ధన్ దాన్య యోజన ద్వారా రైతుల ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఆహర ప్యాకింగ్, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. నాబార్డ్, ఐటీసీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, రైతుల భాగస్వామ్యంతో ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన సాగుతుందన్నారు. సిరుగుప్పలో ఎండు మిరప ప్రాసెసింగ్ యూనిట్‌లో రైతులు భాగస్వామ్యంతో పెట్టుబడి వాటా ఇవ్వడానికి ముందుకు రావడం ఆనందకరమన్నారు. ఏడు జిల్లాలో యూనిట్లు నాబార్డు, ఐటీసీ, ప్రభుత్వ భాగస్వామ్యంతో నడిపేందుకు నిర్ణయించుకుంటే ఒక్క సిరుగుప్పలోనే ఎండుమిరప రైతులు సిద్దిగంగా ప్రాసగింగ్ యూనిట్‌లో పెట్టుబడి వాటా పెట్టారని అన్నారు. సిద్దిగంగా యూనిట్‌లో 1150 మంది సభ్యులు ఉంటే ఇందులో 372 మంది మహిళలు ఉండడం విశేషమన్నారు. కల్యాణ కర్నాటక జిల్లాలో ఏర్పాటు చేస్తున్న వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు దేశ వ్యాప్తంగా మార్కెట్‌లో వినియోగంలోకి వస్తాయన్నారు. నాబార్డు సంస్థ రైతులు అభివృద్ధికి అనేక రకాలుగా సహకారం అందిస్తుదన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు అయిన ఆర్టికల్చర్, అగ్రికల్చర్, సిరికల్చర్, ఫిషరీస్, రంగాల్లో . అలాగే నీటి ప్రాజెక్టులు, చెక్‌డ్యాములన నిర్మాణ రంగాలకు కూడా నాబార్డు ఆర్థిక సహాయం చేసి రైతులను ఆదుకుంటామన్నారు. రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని కోరారు. ఆహార ఉత్పత్తిలో బళ్లారి జిల్లా ముందుండం హర్షణీయమన్నారు. ఇక్కడి రైతులు ఎంతో ఓపిక ఉన్నవారన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఎమ్మెల్సీ సతీష్‌బాబు, రవికుమార్, కొంచగేరి గ్రామ పంచాయితీ అధ్యక్షురాలు, ఇ. ముత్తమ్మ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగరాజు, ఐటీసీ లిమిటెడ్ ఛైర్మన్ సంజీవ్ పూరీ, జిల్లా కలెక్టర్ నాగేంద్ర ప్రసాద్, సిరుగుప్ప ఎమ్మెల్యే నాగరాజు, మాజీ ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రాసెసింగ్ చేసిన ఎండుమిరప ప్యాకెట్‌ను అందజేస్తున్న మంత్రి

మంగళూరులోనూ శ్రీవారి ఆలయం

● భూమి మంజూరు చేసిన ప్రభుత్వం ● టీటీడీ బోర్డు సభ్యుడు నరేష్ కుమార్



టీటీడీ క్యాలెండర్లు విడుదల చేస్తున్న బోర్డు సభ్యుడు నరేష్‌కుమార్, సూపరింటెండెంట్ జయంతి తదితరులు

బెంగళూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): దక్షిణకన్నడ జిల్లా కేంద్రం మంగళూరులోనూ వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించేందుకు ప్రభుత్వం భూమిని మంజూరు చేసిందని టీటీడీ బోర్డు సభ్యుడు నరేష్‌కుమార్ అన్నారు. బెంగళూరు వయ్యాలికావల్‌లోని టీటీడీ ఆలయంలో గురువారం 2026 ఏడాదికి సంబంధించిన క్యాలెండర్‌లు, డైరీలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏటా బెంగళూరులో విక్రయాలు జరుపుతున్నట్లుగానే శ్రీవారి డైరీలు, క్యాలెండర్‌లు సిద్ధం చేశామన్నారు. వేంకటేశ్వరస్వామికి సంబంధించిన డైరీలు, క్యాలెండర్‌లు సొంతానికే కాకుండా ఇతరులకు ఇచ్చేందుకు ఇష్టపడుతారని అటువంటి వారికోసమే సిద్ధం చేశామన్నారు. క్యాలెండర్‌లు రూ.15 నుంచి 450 విలువైనవి సిద్ధంగా ఉండగా, డైరీలు కేవలం రెండు రకాలు మాత్రమే ఉన్నాయని వాటి విలువ రూ.120, 150గా ఉన్నాయన్నారు. బెళగావిలో ఆలయం నిర్మించే విషయమై ఇటీవల జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో ఆమోదించామన్నారు. ఆలయ నిర్మాణాలకు ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారన్నారు. నికరంగా ఎంత మొత్తం అనేది ప్రకటించలేదని కానీ నిర్మాణాలకు అవసరమైన వస్తువులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. తిరుమల పరిధిలో హిందూయేతర ఉద్యోగులను తొలగించామన్నారు. తిరుమలలో భక్తులకు సౌలభ్యాలతో పాటు ఏర్పాట్లు కూడా గతంలో కంటే మెరుగుపడినట్లు భక్తుల ద్వారానే తెలుస్తోందన్నారు. వయ్యాలికావల్ ఆలయంలోనూ నిత్యం దర్శనంతో పాటు అన్ని పూజలు ఉంటాయన్నారు. ఇదే సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ జయంతి మాట్లాడుతూ స్థానిక ఆలయంలో రెండునెలలకు గాను హుండీ ద్వారా రూ.56. 08 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. డైరీలు, క్యాలెండర్‌లు అధికంగా కావాల్సిన వారు, బెంగళూరు కాకుండా ఇతర ప్రాంతాల వారికి అవసరమనుకుంటే ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చునన్నారు.

ఒప్పందం తప్పనిసరి

● పనిమనుషుల నియామకానికి అగ్రిమెంట్ చేసుకోవాల్సిందే.. ● వారాంతపు, ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందే
● నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు, జరిమానా ● ముసాయిదా బిల్లు రూపొందించిన కార్మికశాఖ



బెంగళూరు, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): ఇకపై ఎవరైనా పనిమనుషులను నియమించుకోవాలంటే పకడ్బందీగా ఒప్పంద చేసుకోవాల్సిందే. రాష్ట్ర కార్మికశాఖ సిద్ధం చేసిన ముసాయిదా బిల్లులో కర్ణాటక గృహ కార్మికుల సామాజిక భద్రత సంక్షేమం ప్రకారం ఒప్పందం లేకుండా పని మనుషులను నియమించుకోరాదని స్పష్టం చేస్తోంది. కనీస వేతనాన్ని చెల్లించడం తప్పనిసరి చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే ఉద్యోగం కల్పించినవారు, లేదా ఏజెన్సీలపై కనీసం 3 నెలల జైలుశిక్ష, జరిమానా విధించే అవకాశం ఉన్నట్లు బుధవారం జారీ చేసిన బిల్లులో స్పష్టం చేశారు. సదరు బిల్లుకు సంబంధించి ప్రజలనుంచి సలహాలు, అభ్యంతరాలపై నెలరోజులు గడువు విధించారు. నిబంధనల ప్రకారం ఉద్యోగదాత, కార్మికుల మధ్య లిఖితపూర్వకమైన ఒప్పందం లేకుండా పనిమనిషిగా నియమించుకోరాదు. ఒప్పందంలో కార్మిక చట్టానికి అనుగుణమైన నిబంధనలు పాటించాలి. పనిమనుషులను కేటాయించే విషయంలో సమయం, పనిస్వరూపం, జీతం వంటి అంశాలు నిర్దిష్టంగా పొందుపరిచాలి. వారానికి 48 గంటలకు మించి పనిచేయించుకోరాదు. వారంలో ఒకరోజు లేదా అర్ధరోజు సెలవులు ఇవ్వాల్సి ఉంటుంది. వారికి సమంజసమైన పనిసమయం, విశ్రాంతి అవధి స్పష్టం చేయాలి, వార్షిక వేతనంతో పాటు సెలవులు, కాన్పు ప్రయోజనాలకు అర్హులుగా ఉంటారు. ముసాయిదా బిల్లు ప్రకారం ఉద్యోగం ఇచ్చేవారు, చెల్లించే కనీసవేతనం ముందుగానే నిర్ధారించాలి. ఉద్యోగం ఇచ్చేవారు పని మనుషులను నియమించుకున్న నెలరోజుల్లోగా రిజిస్టర్ చేసుకోవాలి. లేనిపక్షంలో నెలరోజుల్లోగా కార్మికశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. రాజ్యాంగం ప్రకారం ముసాయిదాబిల్లును కర్ణాటక రాష్ట్ర గృహ కార్మికుల సామాజిక భద్రత, కల్యాణ మండలి సిద్ధం చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే 3-7ఏళ్ల జైలుశిక్షతోపాటు రూ.50వేల వరకు జరిమానా విధిస్తారు.

భూసేకరణ ఆపాలి
పరిశ్రమలకు ప్రభుత్వాలు భూములు ధారాదత్తం చేస్తున్నాయంటూ ఏఐకేకేఎంఎస్ నిరసన 4



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1625.98	1631.93
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	7.624	24,465
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	10,508	25,189
నీటి నిల్వ (టీఎంసీలు)	79.73	101.50

కుక్క కరిచి ముగ్గురికి గాయాలు

బళ్లారి సిటీ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు ప్రాంతాల్లో కుక్కల బెడద తీవ్రంగా మారింది. బుధవారం సండూర్ తాలూకా 14వ వార్డులోని పాత చప్పరహళ్ళిలో పిచ్చి కుక్కదాడిలో ముగ్గురు గాయపడ్డారు. వార్డులో అడుకుంటున్న ఇద్దరు పిల్లలపై కుక్క అస్మాత్తుగా దాడి చేసి వారి తల, కడుపు ఇతర భాగాలను కొరికేసింది. 14వ వార్డులో నివాసం ఉంటున్న నాగరాజుతో పాటు రెండేళ్ల బాలుడు మజ్జ్, మూడేళ్ల ఇష్తార్ ఖాన్‌పై కుక్క దాడి చేసింది. ఇంటి సమీపంలో ఉన్న ఒక వ్యక్తిపై కూడా కుక్క దాడి చేసి అతని తొడపై కరిచింది. గాయాలైన ముగ్గురూ ఆస్పత్రిలో చికిత్స పొందారు. నగరంలో వీధికుక్కల కోతుల బెడద పెరిగింది. పిల్లలు, మహిళలు, వృద్ధులు భయం భయంగా తిరుగుతున్నారు. మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలని ఖలందర్ బాషా డిమాండ్ చేశారు.



సండూరులో కుక్కల గుంపు

దరఖాస్తుల ఆహ్వానం

హోస్పేట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): బాలల దినోత్సవం సందర్భంగా ధైర్యసాహసాలు పప్రదర్శించిన పిల్లలకు ఇచ్చే హొయసల, కేలాడి చెన్నమ్మ శౌర్య అవార్డులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహిళా శిశు అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. బాలల దినోత్సవ వేడుకల్లో ముఖ్యాంశంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇతరుల ప్రాణాలను కాపాడి ధైర్యం ప్రదర్శించిన బాలలకు ఈ అవార్డు అందజేయనున్నారు. ఈ అవార్డుకు అర్హతలు 2024 ఆగస్టు 1నుంచి 2025 జూలై 31 మధ్య కలిగి ఉండాలి. ఎంపికైన వారికి ఒక్కొక్కరికి రూ. 10వేలు, అవార్డు, సర్టిఫికెట్ అందజేస్తారు. దరఖాస్తు ఫారాలను జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం, మహిళా శిశు అభివృద్ధి శాఖ నుంచి పొందవచ్చు వ ఈనెల 21లోపు అందజేయాన్నారు.

డిజిటల్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోండి: కేంద్ర మంత్రి

బళ్లారి గాంధీనగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి):కార్యక్రమంలో భాగంగా మంత్రి నిర్మలా సీతారామన్ సిరుగుప్ప తాలూకా పరిధిలోని బాగేవాడి గ్రామంలో ఏర్పాటు చేసిన డిజిటల్ పబ్లిక్ లైబ్రేరిని సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాటామంతీ కలిపారు. జిల్లా పంచాయతీ నిధుల క్రింద రూ 24లక్షలు వెచ్చించి నిర్మించిన ఆధునిక గ్రంథాలయంలో డిజిటల్ సౌకర్యాలు చక్కగా రూపొందించబడిన లైబ్రరీ సేవలను చక్కగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ లైబ్రరీలో వివిధ విషయాలకు సంబంధించి 5,800కంటే అధికంగా పుస్తకాలు ఉండడం గమనార్హం అన్నారు. ఈ పుస్తకాలు పాఠకుల అభ్యాసాన్ని అనుభవాన్ని మెరుగు పరడానికి కంప్యూటర్ సిస్టమ్‌లు, డిజిటల్ యాక్సెలు అందుబాటులో ఉండడం విశేషం అన్నారు. విద్యార్థులు, స్థానిక ప్రజలు డిజిటల్ గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సిరుగుప్ప ఎమ్మెల్యే బీఎం నాగరాజు, అదనపు ముఖ్య కార్యదర్శి అభివృద్ధి కమిషనర్ ఉమా మహాదేవన్, జిల్లాధికారి నాగేంద్ర ప్రసాద్, జిల్లా పంచాయతీ సీఈఓ మహ్మద్ హారీస్ సుమ్మైర్, మంత్రి కార్యదర్శి అనురుద్ శ్రావణ్, జిల్లా స్థాయి అధికారులు, పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి సీతారామన్

ప్రాసెసింగ్ యూనిట్లతో రైతులకు అధిక ధర

రాయచూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఆగ్రో ప్రాసెసింగ్ కేంద్రాలను ఉపయోగించడం వల్ల రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు అధిక ధరలు లభిస్తాయని, ఇది రైతులకు మార్కెటింగ్, కనెక్టివిటీని సులభతరం చేస్తుందని కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రైతులకు సూచించారు. గురువారం సింధనూరు తాలూకాలోని జవళగేరా గ్రామంలో భారత ప్రభుత్వం, నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన రైతు శిక్షణ, జనరల్ ఫెసిలిటీ సెంటర్ ఫర్ ఆగ్రో ప్రాసెసింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొని మంత్రి మాట్లాడారు. రాయచూరు జిల్లా ఒక్కటే దాదాపు 40 వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాలను ప్రాసెస్ చేయడానికి తగినంత ఉత్పత్తి చేస్తుందని నివేదించబండిందన్నారు. మొత్తం రాయచూరు జిల్లాను కవర్ చేయడానికి ఇది సరిపోతుందన్నారు. తుంగభద్ర, కృష్ణ నదుల మధ్య ఉన్న ఈ భూమి చాలా సారవంతమైందన్నారు. ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం సుమారు 80,000 మెట్రిక్ టన్నుల వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాలతో, సుమారు 34,000 మెట్రిక్ టన్నుల శనగలు ఉత్పత్తి అవుతాయని వివరించారు. ఉత్పత్తి ఏదైనా, రైతులు ఉత్పత్తిని ప్రాసెస్ చేసి నేరుగా మార్కెట్‌కు రవాణా చేయడానికి బదులుగా ప్యాకెట్లలో లేదా ఇతర రూపాల్లో విక్రయిస్తే మంచి ధర లభిస్తుందన్నారు. ఈ దశలో ఆలోచిస్తూ, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాల స్థాపనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా కల్యాణ కర్ణాటక ప్రాంతంలోని అన్ని జిల్లాల్లో వ్యవసాయ ప్రాసెసింగ్ కోసం కైతుల శిక్షణ, సాధారణ సౌకర్యాల కేంద్రాల ఏర్పాటుకు పచ్చజెండా ఊపిందన్నారు. ఈ వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి రైతులకు సూచించారు. వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాల స్థాపనకు జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు(నబార్డ్)మాతో చేతులు కలపడం మంచి పరిణామాన్నించ్చిందన్నారు. రాష్ట్ర, కేంద్రంలోని ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా ప్రధాన కార్యాలయంలోని డిప్యూటీ కమిషనర్లు, జడ్పీ సీఈఓలు, వ్యవసాయ శాఖ అధికారులు ఇటువంటి వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాల బలోపేతం పై దృష్టి పెట్టాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలను అమలు చేసిందన్నారు. రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందించడానికి మేము ప్రాధాన్యత ఇచ్చామన్నారు. 24.74 కోట్ల మంది రైతులకు కిసాన్ కార్డులు ఇచ్చామన్నారు. 8000 కోట్ల రూపాయల విలువైన భూసార పరీక్షలు నిర్వహించామన్నారు. వ్యవసాయ సించాయి పథకం కింద నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.93,000కోట్లు గ్రాంట్‌గా ఇచ్చామని వివరించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం కింద ఆహార కార్మికులకు రూ.1.74 లక్షల కోట్లు పరిహారంగా ఇచ్చామన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ప్రతి రైతుకు వార్షికంగా రూ.3.96 లక్షల కోట్లు ఉపయోగించామని వివరించారు. రాయచూరు, యాదగిరి జిల్లాల్లో నీతి ఆయోగ్ ప్రతిష్ఠాత్మక జిల్లా కార్యక్రమాలు అమలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు మరియు ఇతర సమస్యలను సమీక్షిస్తున్నారు. కల్యాణ కర్ణాటక ప్రాంతంలోని జిల్లాలో రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు వంటి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించే పనిని చక్కగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2020-23 విద్యా సంవత్సరంలో, నీతి ఆయోగ్ నిర్వహించిన ఆస్పల్ డిస్ట్రిక్ట్ బ్యాంకింగ్‌లో రాయచూరు జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని, మస్కి తాలూకా దక్షిణ భారత దేశంలో అగ్రస్థానంలో ఉందని వివరించారు. కార్యక్రమంలో నేషనల్ బ్యాంక్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నబార్డ్) చైర్మన్ షాజీ కెవి, రాయచూరు డీసీ నితీష్ కే, జడ్పీ సీఈఓ ఈశ్వర్ కందు, జిల్లా ఎస్పీ పుట్టమాదయ్య, ప్రజాప్రతినిధులు వెంకటరావ్ నాడగౌడ, కేవిరుపాక్షప్ప, జవళగేరా గ్రామ పంచాయతీ అధ్యక్షుడు నాగలింగ యమనూరప్ప తదితరులున్నారు.



రాయచూరులో ప్రాసెసింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

కేంద్ర నిధులతో మరిన్ని పథకాలు

సిరుగుప్ప (ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో కేంద్రం మరిన్ని ప్రజోపయోగపథకాలు ప్రవేశపెట్టనుందని, స్వదేశీ నినాదంతో భారతదేశం మరింత ఆర్థికాభివృద్ధి సాధ్యమని కేంద్ర, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. గురువారం తాలుకాలోని బాగేవాడి గ్రామాన్ని ఆమె సందర్శించారు. స్థానికంగా నిర్మించిన గ్రంథాలయాన్ని ఆమె పరిశీలించారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ దేశం కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే సోమలింగప్ప, జిల్లా అధ్యక్షులు అనిల్ నాయక్ ఆమెకు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ తాలుకా అధ్యక్షుడు మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యోత్సవంపై నేడు సన్నాహక సమావేశం

● కలెక్టర్ నాగేంద్ర ప్రసాద్



బళ్లారి సిటీ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కన్నడ రాజ్యోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన రాజ్యోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని, ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. నగరంలోని పాత జిల్లాకలెక్టర్ హాల్లో జరిగే సమావేశానికి జిల్లాస్థాయి అధికారులు, వివిధ కన్నడ అనుకూల సంస్థల ఆఫీస్ బేరర్లు, కన్నడ ఔత్సాహికులు నిర్ణీత సమయంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

అక్రమ రవాణాపై అధికారుల ఆరా

బళ్లారి సిటీ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కిర్లోస్కర్ కంపెనీ అనుమతి లేకుండా ఖనిజాన్ని రవాణా చేస్తోందన్న ఆరోపణలపై విచారణ బృందం రంజిత్‌పూర్ గ్రామంలో గురువారం రెండవసారి తనిఖీలు నిర్వహించింది. కిర్లోస్కర్ కంపెనీ రెవెన్యూ భూమిని అనుమతి లేకుండా ఖనిజాన్ని రవాణా చేయడానికి ఉపయోగిస్తుంచుకోవడంపై జనసంగ్రామ పరిషత్ బళ్లారి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. జిల్లా కలెక్టర్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ నేతృత్వంలో గనులు, భూగర్భ శాస్త్ర శాఖ, రెవెన్యూ ,కేఐఏడీబీ అధికారులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేశారు. రంజిత్‌పూర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్(ఆర్ఐపీఎల్) బండిదారిపైచెక్ పోస్టును ఏర్పాటు చేసింది. దీనిని రైతులు ఎప్పటి నుంచో ఉపయోగిస్తున్నారు. కిర్లోస్కర్ కంపెనీ ఖనిజ ట్రక్కులను మాత్రమే ఇక్కడకు తరలించడానికి అనుమతిస్తున్నారు. అయితే రైతులు, పశువుల కదలికలను నియంత్రిస్తున్నారు. చెక్‌పోస్టును వెంటనే తొలగించి పశువులను తరలించడానికి అనుమతించాలని జనసంగ్రామ పరిషత్ నాయకులు, రైతులు కోరుతున్నారు.

గ్రామాల్లో గొడవలు వద్దు : సీఐ



గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఐ వాసుకుమార్

కంప్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ప్రశాంతంగా జీవించాలని, చిన్నాపెద్దా సమస్యలకు గొడవలకు దిగరాదని సీఐ వాసుకుమార్ సూచించారు. గురువారం కంప్లి పోలీస్‌స్టేషన్‌లో గ్రామస్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా 'ప్రతి ఇంటికి పోలీసు' అనే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇళ్ల వద్దకు వచ్చిన పోలీసులకు తమ సమస్యలు తెలియజేయాలన్నారు. పోలీసులతో పాటు అక్కడ వుండే ప్రముఖులు ముందుకు వచ్చి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని హెచ్చరించారు. రానున్న దీపావళి పండుగ రోజుల్లో కూడా ఎలాంటి సంఘటనలు జరుగకుండా చూసుకోవాలన్నారు.

రోడ్లపై వ్యాపారాలు చేయరాదు

● జిల్లా మత్స్యశాఖాధికారి శివన్న



మత్స్యకారులతో చర్చిస్తున్న అధికారి శివన్న

కంప్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కంప్లి కోట వద్ద మత్స్యకారులు రోడ్డుపై వ్యాపారం చేయరాదని జిల్లా మత్స్యకారుల శాఖాధికారి శివన్న సూచించారు. గురువారం ఆయన వ్యాపారులతో మాట్లాడుతూ మత్స్యకారులు రోడ్డుపై చేపల వ్యాపారం చేపట్టడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, ఇకపై ఇలా కొనసాగించడం సరికాదన్నారు. కంప్లి మాంసం మార్కెట్లో చేపలు అమ్మాలన్నారు. అక్కడే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. సలహాలు, సూచనల మేరకు వెంటనే తమ షాపులను మార్కెట్‌కు మార్చుకోవాలని తెలిపారు. వారితో పాటు పురసభ ముఖ్యాధికారి మల్లికార్జున, ప్రకాష్ బాబు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు

న్యాయవాది అరెస్ట్‌కు డిమాండ్



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత సమితి నాయకులు

సిరుగుప్ప, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి యత్నించిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని సిరుగుప్ప తాలుకా దళిత హక్కుల సమితి అధ్యక్షుడు ఈరణ్ణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ గౌసియా బేగమ్‌కు వినతిపత్రం అందజేశారు. సుప్రీం కోర్టులోనే ఇలాంటి సంఘటన జరగడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే న్యాయవాది రాకేష్ కిషోర్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళితుల హక్కుల సమితి ప్రధాన కార్యదర్శి గురుస్వామి, నాయకులు ఓబుళేషప్ప, సురేష, బసవరాజు, నాగరాజు, మునియప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వగ్రామంలో మాజీ మంత్రి ఆనంద్ సింగ్ సందడి

కంప్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి ఆనంద్ సింగ్ తన స్వగ్రామమైన శంకర్‌సింగ్ క్యాంపులో తన చిన్ననాటి స్నేహితులతో సందడి చేశారు. గురువారం గ్రామానికి వచ్చిన ఆయన గ్రామంలో సమస్యలపై ఆరా తీశారు. అనంతరం పాత స్నేహితులతో కలిసి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. అనంతరం పొలాల్లో పండిస్తున్న పంటలపై అడిగి తెలుసుకున్నారు. రామానాయుడు, కేశవరెడ్డి, రెహమాన్ సాబ్, శ్రీనివాసులు, రియాజ్ తదితరులు ఆయనతో కలిసి మాట్లాడారు.



చిన్ననాటి స్నేహితులతో మాజీమంత్రి ఆనంద్‌సింగ్

హోసూరు జోన్

ప్రజారోగ్య కమిటీ సమావేశంలో

కీలక తీర్మానాలకు ఆమోదం



సమావేశంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

హోసూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): హోసూరు కార్పొరేషన్‌లో ప్రజారోగ్య కమిటీ సమావేశానికి హెల్త్ కమిటీ చైర్మెన్ మాదేశ్వరన్ అధ్యక్షత వహించగా కమిషనర్ షబీర్ ఆలం, మున్సిపల్ వెల్ఫేర్ అధికారి అజిత పాల్గొన్నారు. సమావేశంలో ఏడు ప్రముఖ తీర్మానాలు ఆమోదించారు. ప్రజారోగ్య కమిటీ చైర్మెన్ మాదేశ్వరన్ మాట్లాడుతూ వివాహాలు, వివిధ కార్యక్రమాలలో కార్యక్రమానికి హాజరయ్యే వారికి ప్లాస్టిక్ ప్లేట్‌లలో ఆహారాన్ని వడ్డిస్తున్నారన్నారు. టీ దుకాణాల్లో మరియు రెస్టారెంట్లలో ప్లాస్టిక్ కవర్లలో టీతోపాటు ఆహారాన్ని పార్సిల్ ఇస్తున్నారన్నారు. ఇది ప్రత్యక్షంగా ప్రజలపై ప్రభావం చూపుతోందన్నారు. ప్రత్యేకించి క్యాన్సర్‌లకు దారి తీస్తుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ కవర్లతో రూపొందించిన పేపర్‌ప్లేట్స్, పార్సిల్స్‌కు ఉపయోగించే కవర్లను వాడరాదన్నారు. వీటిని నిల్వ చేసినా అమ్మినా స్వాధీనం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా డెంగీ వ్యాపించకుండా తగిన చర్యలు చేపట్టాలని, వీధి కుక్కల గాయాలకు గురైనవారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోందన్నారు. ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. దర్గా సరస్సులో కోళ్ల వ్యర్థాలను పడేస్తున్నారని, అలాగే ప్రైవేట్ ఆసుపత్రి వ్యర్థాలను కూడా రామనగర్ సరస్సులో పారబోస్తున్నారని ఆ ప్రాంతంలో నిఘా కెమరాలు అమర్చి నిఘా వ్యవస్థ కల్పించి అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ సందర్భంగా హోసూరు కార్పొరేషన్‌లో ప్రజారోగ్య కమిటీ సమావేశంలో అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో వైద్యులు, నర్సులు, కార్పొరేషన్ ఆసుపత్రి ఆరోగ్య శాఖ అధికారులు, పశువైద్య సిబ్బంది, ప్రజారోగ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రం ప్రారంభం



అగ్నిమాపక వాహనానికి పచ్చజెండా ఊపుతున్న కలెక్టర్ దినేశ్ కుమార్

హోసూరు(కృష్ణగిరి), అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కృష్ణగిరి జిల్లా శూలగిరి తాలూకా మరుతాండపల్లిలో అగ్నిమాపకశాఖ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శూలగిరి పెద్దపెద్ద కొండలు ఉన్న ప్రాంతం. 15 కిలోమీటర్ల పరిధిలో అత్యవసర పరిస్థితులకోసం కొత్త అగ్నిమాపక శాఖ కేంద్రం కావాలని కోరిన మేరకు అధికారులు స్పందించారు. 2025-26 సంవత్సరానికి అగ్నిమాపక శాఖ అనుమతి ఇచ్చింది. రూ.2.37 కోట్లతో నూతన విభాగాన్ని ఏర్పాటు చేశారు. మరుతాండపల్లి పంచాయతీలో గురువారం కలెక్టర్ దినేశ్‌కుమార్ పచ్చజెండా చూపారు. తమిళనాడు అగ్నిమాపక శాఖ డిప్యూటీ డైరెక్టర్ (సేలం జోన్) సి.కళ్యాణ్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి వేలు, స్టేషన్ అధికారులు శక్తివేల్, నాగవిజయన్, రాజు, హోసూరు తాలూకా అధికారి రమేశ్, బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారులు కళా, కార్తీ తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఇంట్లో స్వదేశీ వస్తువులను వాడాలి: ఎమ్మెల్సీ



సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి సభ్యుడు వైఎం సతీశ్

బళ్లారి సిటీ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంట్లో స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని, అలానే మేక్‌ఇన్ ఇండియా సాధ్యమని ఎమ్మెల్సీ వైఎం సతీశ్ అన్నారు. గురువారం నగరంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాలంబన భారతదేశం తీర్మానంలో భాగంగా స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని బీజేపీ కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేపట్టాలన్నారు. నెలరోజులుగా ఇంటింటి ప్రచారం చేపడ్తున్నారు. ఈ ప్రచారం సెప్టెంబర్ 25(పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి) న ప్రారంభించబడిందని, డిసెంబర్ 25(భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి) న ముగుస్తుందన్నారు. ఈ ప్రచారం సాదారణ పౌరుల భాగస్వామ్యం గురించి అవగాహన కల్పిస్తుందని, ప్రతి భారతీయుడుకి స్వావలంబన భారతదేశం యొక్క సందేశాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థుల్లో అవగాహన కల్పించడానికి ప్రముఖ వ్యక్తుల వ్యాసాలు, క్విజ్‌ల ప్రసంగాలు, సంతకాల సేకరణ ప్రచారాలు, వీధి నాటకాలు, బ్యానర్లు ద్వారా ప్రచారం నిర్వహించబడుతుంది. దీనిని తాలూకాలు, నగరాల్లో నిర్వహిస్తామన్నారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లాధ్యక్షుడు అనిల్‌కుమార్, నాయకులు గురులింగనగౌడ, డాక్టర్ బీకే సుందర్ మూర్తి, హెచ్.హనుమంతప్ప, కే.ఎస్.దివాకర్, ఎర్రంగళి తిమ్మారెడ్డి తదితరులున్నారు.

భూసేకరణ ఆపాలి

● పరిశ్రమలకు ప్రభుత్వాలు భూములు ధారాదత్తం చేస్తున్నాయంటూ ఏఐకేకేఎంఎస్ నిరసన



నిరసన తెలుపుతున్న రైతుసంఘం నాయకులు

కంప్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): రైతుల భూములు స్వాధీనం చేసుకోవడాన్ని నిరసిస్తూ ఏఐకేకేఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. కురుగోడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఈ నిరసనలో సంఘం నాయకులు గోవిందు రాజా, సంఘం అధ్యక్షుడు గోవింద్, జిల్లా కార్యదర్శి గుర్లి రాజా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపనకు భూములు దారాదత్తం చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భూఆక్రమణ బహుళజాతి కంపెనీల కోరికలు, కోరికలను నెరవేర్చడానికి వివిధ విచక్షణారహితంగా రైతుల నుంచి భూములు లాక్కుంటున్నాయన్నారు. ఇటీవల ఒడిశా ప్రభుత్వం కియోంగర్ జిల్లాలోని పటానా బ్లాక్‌లో పదకొండు వేల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటామని ప్రకటించింది. అలా చేయడానికి 16 గ్రామాలను పూర్తిగా నాశనం చేశారన్నారు. వేలాది మందిని నిరాశ్రయులుగా నిరుద్యోగులుగా మార్చేసి, ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సత్యసాయి జిల్లాలో 23 వేల ఎకరాల వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మురదాబాద్ జిల్లాలో భూమిని స్వాధీనం చేసుకుంటామని ప్రకటించింది. ఈ ఉదాహరణలు మంచుకొండ యొక్క కొన మాత్రమే అంతేకాకుండా ఈ ప్రభుత్వాలు సామాన్య ప్రజల జీవనోపాధిపై దాడి చేస్తున్నాయి. సామాన్య ప్రజల జీవనోపాధిపై దాడి చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మురదాబాద్ జిల్లాలో వందలాది మంది సామాన్యులను వారి జీవనోపాధి నుండి తరిమికొట్టిందని, ఇలా దేశవ్యాప్తంగా పరిశ్రమల కోసం రైతుల కడుపు కొట్టడం ప్రభుత్వాలకు ఆనవాయితీగా మారిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు సామాన్య ప్రజల పట్ల చూపుతున్న వైఖరి సరికాదన్నారు. ఈ సందర్భంగా సంఘం తాలుకా అధ్యక్షుడు లింగప్ప, కార్యదర్శి బసవరాజు, సభ్యులు వన్నూరప్ప, కాళింగప్ప, మారెప్ప, పంపనగౌడ, బసవనగౌడ, సిద్దప్ప, నాగరాజు, నాగిరెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాంయ్...

అర్థర్ మిల్లర్ (జయంతి)



అమెరికాకు చెందిన నాటక రచయిత, వ్యాసకర్త అర్థర్ మిల్లర్ 1915 అక్టోబరు 17న జన్మించారు. 7 దశాబ్దాలకుపైగా రచయితగా కొనసాగారు. 'డెత్ ఆఫ్ ఎ సేల్స్ మన్' అనే నాటకం 20వ శతాబ్దంలో అమెరికన్ నాటకాలలో ఎంతో పేరొందింది. నాటక రంగంలో సేవలకు 'పులిట్జర్ ప్రైజ్', పలు పురస్కారాలు పొందారు. న్యూయార్క్‌లోని 'అమెరికన్ థియేటర్ హాల్ ఆఫ్ ఫేమ్'లో సభ్యుడు. 2005 ఫిబ్రవరి 10న కన్నుమూశారు. ఆయనకు సంతాపంగా బ్రాడ్‌వే థియేటర్లలో ప్రదర్శనలు నిలిపేశారు.

స్మితా పాటిల్ (జయంతి)



ప్రముఖ బాలీవుడ్ నటి స్మితా పాటిల్ 1955 అక్టోబరు 17న పూనెలో జన్మించారు. నాటకరంగం నుంచి బుల్లితెరపైనా, వెండితెరపైనా సత్తా చాటుకున్నారు. పదేళ్లలో హిందీ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, కన్నడ భాషలలో 80కుపైగా సినిమాలలో నటించారు. 1985లో 'పద్మశ్రీ' పొందారు. రెండు జాతీయ, ఒక ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. మహిళల హక్కులకోసం ఆమె ప్రత్యేకంగా కృషి చేశారు. 31వ ఏట 1986 డిసెంబరు 13న కన్నుమూశారు. కాగా మరణానంతరం ఆమె నటించిన పది సినిమాలు విడుదలయ్యాయి.

అనిల్‌కుంబ్లే (పుట్టినరోజు)



ప్రముఖ క్రికెటర్ అనిల్‌కుంబ్లే 1970 అక్టోబరు 17న బెంగళూరులో జన్మించారు. 18ఏళ్లపాటు టెస్ట్‌మ్యాచ్‌లలో, వన్డేలలోనూ క్రికెటర్‌గా, కోచ్‌గా, కామెంటేటర్‌గా రాణించారు. ఉత్తమ లెగ్‌స్పిన్ బౌలర్‌లలో ఒకరు. టెస్ట్‌క్రికెట్‌లో 619 వికెట్‌లు తీసిన ఘనత ఉంది. 2005లో 'పద్మశ్రీ' పొందారు. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ జట్లకు మెంటార్‌గా, ఐసీసీ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించారు. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేంలో చోటు పొందిన దేశ నాల్గవ క్రికెటర్. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ జట్టుకు ప్రధాన కోచ్‌గా ఉన్నారు.

కీర్తి సురేశ్ (పుట్టినరోజు)



ప్రముఖ మోడల్, నటి కీర్తి సురేశ్ 1992 అక్టోబరు 17న చెన్నైలో జన్మించారు. తమిళ, తెలుగు, మళయాళ సినిమాలలో నటించారు. అలనాటి నటి సావిత్రి బయోపిక్ 'మహానటి'తో ఉత్తమ నటిగా నేషనల్ ఫిల్మ్ అవార్డ్ పొందారు. తండ్రి జీ సురేశ్‌కుమార్ దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలలో బాలనటిగా నటించారు. 5 సైమా, 2 ఫిల్మ్‌ఫేర్, 2 జీ సినిమా ఇతర అవార్డులు అందుకున్నారు. పలు భాషల సినిమాల ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.

నేడు మడకశిరకు రైల్వే సహాయ మంత్రి

మడకశిర టౌన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న శుక్రవారం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామితో కలిసి ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. తుమకూరు-రాయదుర్గం రైల్వే లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయడంలో భాగంగానే మంత్రి పర్యటిస్తున్నారన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు పట్టణ సమీపంలో రైల్వే పనులను పరిశీలిస్తారన్నారు. రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే పారిశ్రామిక అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయనీ, వాటిని తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు.

నగర మార్కెట్లకు దీపావళి శోభ

బెంగళూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): నగరంలో దీపావళి శోభ ఎటుచూసినా కనిపిస్తోంది. దీపావళి పండుగకోసం రంగురంగుల దీపాలతోపాటు మట్టి ప్రమిదలు ప్రతిచోటా విక్రయిస్తున్నారు. మరో మూడు రోజుల్లో దీపావళి పండుగ వస్తున్న తరుణంలో నగరంలోని ప్రధానమైన ప్రాంతాలలో మట్టిదీపాల విక్రయం జోరందుకుంది. మల్లేశ్వరం మార్కెట్‌లో రోడ్డుపక్కన విక్రయిస్తున్న దీపాలు ఇలా ఆకట్టుకుంటున్నాయి. గతంతో పోలిస్తే మట్టిదీపాల విక్రయాలు జోరందుకున్నట్టు సమాచారం. రకాల దీపాలు అందుబాటులో ఉన్నాయి.




మల్లేశ్వరంలో దీపాల అమ్మకాలు ఇలా...

ముగిసిన దేవీ మహాత్మ్యం ప్రవచనం



ప్రసంగిస్తున్న సామవేదం షణ్ముఖ శర్మ

బెంగళూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): నగరంలోని మారతహళ్ళిలోని ఒక ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఆరు రోజులుగా కొనసాగుతున్న దేవీ మహాత్మ్యం అంశంపై (చండీ సప్తశతి) బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ ప్రవచనం ముగిసింది. నాలుగు స్తోత్రాలు, వాటి అంతరార్థాలను కలుపుకొంటూ ఆధ్యాత్మిక సమన్వయంతో సాగిన ప్రవచనం గురువారం పూర్ణాహుతితో సంపూర్ణమైంది. ప్రవచనాలను వినేందుకు బెంగళూరు వాసులే కాకుండా వివిధ ప్రాంతాలనుంచి వచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు.



హాజరైన భక్తులు

ఆకట్టుకున్న పిల్లల సంత

చింతామణి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బెంగళూరు డబుల్‌రోడ్డులోని కిశోర విద్యాభవనం హైస్కూల్‌లో గురువారం పిల్లల సంత నిర్వహించారు. 40 స్టాల్స్‌కుపైగా ఏర్పాటు చేయగా 200మందికిపైగా విద్యార్థులు ప్రారంభించారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లతోపాటు రవ్వ ఉండ, నిప్పట్, జామూన్, పానిపూరి, ఐస్‌క్రీం, బర్ఫీ తదితర తినుబండారాలు ఏర్పాటు చేశారు. ఈ సంత ప్రధాన ఉద్దేశ్యం దైనందిన వ్యాపారంపై పిల్లల్లో అవగాహన కల్పించడమేనని ప్రిన్సిపాల్ సీవీ మంజునాథ్ తెలిపారు. పిల్లలకు ఆర్థిక వ్యవహారాలు, లాభ, నష్టాల గురించి తెలుసునేలా చేస్తున్నట్టు తెలిపారు. సంతలో రూ.5వేలు పెట్టుబడితో ఐస్‌క్రీం వ్యాపారంలో రూ.10వేలు ఆర్జించిన విద్యార్థులను అభినందించారు. సంతను ప్రధానోపాధ్యాయులు రేఖా బైరారెడ్డి ప్రారంభించగా సంయోజకులు సంపత్‌కుమార్, శంకర్‌రావ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



పానీ పూరీని విక్రయిస్తున్న విద్యార్థులు

విద్యామంత్రికి ప్రైవేట్ విద్యాసంస్థల సమాఖ్య సత్కారం

బెంగళూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్ఎల్‌సీ, ద్వితీయ పీయూ పరీక్షల్లో ఉత్తీర్ణతకై 35 నుంచి 33మార్కులుగా తగ్గించే నిర్ణయంపై ప్రైవేట్ విద్యాసంస్థలు సంతృప్తి వ్యక్తం చేశాయి. గురువారం విద్యాశాఖ మంత్రి మధు బంగారప్పను ప్రైవేట్ విద్యాసంస్థల సమాఖ్య ప్రధాన కార్యదర్శి డీ శశికుమార్‌తోపాటు పలువురు సత్కరించారు. ఎమ్మెల్సీ పుట్టణ్ణ, మాజీ మంత్రి ఆయనూరు మంజునాథ్, ఎంఎస్ బైరేగౌడ, మహేశ్‌కుమార్, ధనంజయ్, హెచ్ రామచంద్ర, రేణుకేశ్‌లు పాల్గొన్నారు. స్వీట్లు పంచి మంత్రికి శాలువాతో సత్కరించారు.



మంత్రిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ పుట్టణ్ణ తదితరులు

సూర్యఘర్‌తో ఉచిత విద్యుత్

నంబులపూలకుంట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): సూర్యఘర్ పథకంతో పల్లెల్లో విద్యుత్ కష్టాలు తీరనున్నాయి. ఈ పథకం ద్వారా వినియోగదారులకు ఉచిత విద్యుత్ లభిస్తుంది. మిగులు విద్యుత్ విక్రయించి ఆదాయం పొందే అవకాశం ఉంది. బీడు భూములు, సాగుకు నోచుకోని భూములలో సోలార్ పార్క్ ఏర్పాటు చేసి రైతులు ఏడాదికి ఆదాయం అందించే క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నాయి. సూర్యరశ్మి ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. ఇప్పకే జిల్లాలో ఎన్నో సోలార్ పార్క్‌లు ఉన్నాయి. ఏడాదికి ఎకరాకు రూ. 31వేలు లీజుగా రైతులకు చెల్లిస్తున్నాయి. వినియోగదారులు ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉంటుంది. నెల నెలా విద్యుత్ బిల్లు కట్టే బాధ ఉండదు. పైగా మిగులు విద్యుత్ కొనుగోలును ప్రభుత్వమే కొనుగోలు చేయడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుంది.



వినియోగదారుడికి ఆదాయం

ఇంటిపై సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. వినియోగానికి పోనూ మిగిలిన విద్యుత్‌ను విక్రయించుకోవచ్చు. ప్రతినెలా వినియోగదారుడికి ఆదాయ వనరుగా ఉంటుంది. ఈ పథకాన్ని ప్రభుత్వం, బ్యాంకులు ప్రోత్సహిస్తున్నాయి. ఒకసారి ప్యానెల్స్ ఏర్పాటు చేస్తే 25 సంవత్సరాల వరకు విద్యుత్ వినియోగం చేసుకోవచ్చు. ఇంటి పైకప్పు కనీసం 100 చదరపు అడుగులు ఉంటే కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవచ్చు. కిలోవాట్‌కు రూ. లక్ష ఖర్చు అవుతుంది. 120 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రూ. 30వేలు రాయితీని పొందవచ్చు. రెండు కిలోవాట్లకు రూ.1.40 లక్షలు ఖర్చు చేయాలి. 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రూ. 60 వేల రాయితీ పొందవచ్చు. మూడు కిలోవాట్లకు రూ.2.30 లక్షలు ఖర్చు అవుతుంది. 360 యూనిట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రూ. 78 వేలు రాయితీ పొందే అవకాశం ఉంది. మూడు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకుంటే.. ఇంటి అవసరాలకు కావల్సిన విద్యుత్‌ను వినియోగించుకొని మిగిలిన దానిని విక్రయించుకునే అవకాశం ఉంది. బ్యాంకులు విరివిగా రుణాలు ఇస్తున్నాయి. సబ్సిడీ పోనూ యూనిట్ విలువ మొత్తంలో 90శాతం వరకు రుణ సదుపాయం ఉంటుంది. రుణ మొత్తాన్ని వాయిదాల పద్ధతిలో చెల్లించుకోవచ్చు. మిగిలిన విద్యుత్‌ను యూనిట్‌కు రూ.2.09 చొప్పున విద్యుత్‌శాఖ కొనుగోలు చేస్తుంది.

ప్రభుత్వ సౌలభ్యాలు సద్వినియోగం చేసుకోండి

గొర్రెల పెంపకం సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు సీవీ లోకేశ్‌గౌడ



దానిమ్మ తోటలో సీవీ లోకేశ్‌గౌడతో గ్రామస్థులు

శిడ్లఘట్ట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సౌలభ్యాలను సద్వినియోగం చేసుకోవాలని గొర్రెల పెంపకం సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు సీవీ లోకేశ్‌గౌడ అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలోని ఘట్టమారనహళ్ళి గ్రామాన్ని సందర్శించారు. లీలమ్మ నారాయణస్వామిలకు చెందిన దానిమ్మ తోటను పరిశీలించారు. పంట దిగుబడి బాగుందని ప్రశంసించారు. ఈసారి పంట బాగున్నా నిల్వ సరిగా లేకపోవడం వల్ల ఆశించిన మేర లాభాలలో కొంత తగ్గే అవకాశం ఉందన్నారు. కాగా గొర్రెల పెంపకంపై ఆసక్తి ఉన్నవారికి ప్రభుత్వం నుంచి సౌలభ్యాలు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా మహిళా స్వ సహాయ సంఘాల సభ్యులు మహాలక్ష్మి తదితరులనుంచి సంఘం కార్యకలాపాలపై వివరాలు పొందారు.

ప్రజల చెంతకే ఆరోగ్యానికి శ్రీకారం



నూతన వాహనానికి పచ్చజెండా చూపుతున్న రోటరీ సభ్యులు

బెంగళూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పీఈఎస్ మెడికల్ కళాశాల, రోటరీ ఇంటర్నేషనల్ 319లు సంయుక్తంగా ఒప్పందం చేసుకున్నాయి. ప్రత్యేక వాహనాన్ని గురువారం లాంఛనంగా విడుదల చేశారు. మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సురేశ్ కృష్ణమూర్తి, రోటరీ ముఖ్యులు సతీశ్ మాధవన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రత్యేక వాహనం ద్వారా ప్రజల చెంతకు వెళ్లి వైద్యసేవలు అందిస్తామని ప్రకటించారు.

గ్రామాభివృద్ధిపై సభ్యుల సమావేశం



గ్రామపంచాయతీ సభ్యుడు నారాయణప్ప తదితరులు

దొమ్మసంద్ర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దొమ్మసంద్ర గ్రామపంచాయతీ అధ్యక్షుడు నరేశ్ తీరుపై సభ్యుడు నారాయణప్ప, దళితసంఘం సభ్యుడు దొమ్మసంద్ర మునిరాజు, అణకహళ్ళి కృష్ణప్ప తదితరులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. స్థానిక అంబేడ్కర్ భవనంలోని సభాంగణంలో గురువారం ప్రత్యేక సమావేశం జరిగింది. అధ్యక్షుడు నరేశ్ సభ్యులకు గౌరవం ఇవ్వడంలేదని, గ్రాంట్లు సరిగా ఇవ్వడం లేదన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములను దుర్వినియోగం చేస్తున్నారని నారాయణప్ప ఆరోపించారు. పంచాయతీ రికార్డ్‌బుక్‌లో ఫారం నెంబరు 9, 10, 11, 12 రికార్డులను దుర్వినియోగం చేశారన్నారు. మరో సభ్యులు ఆరతిగౌడ మాట్లాడుతూ అధ్యక్షుల ధోరణిని ఖండించారు. పేదదళితులకు 94సీసీ కింద ఇల్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కర్ణాటక దళిత సంఘర్ష సమితి పరివర్తన సంఘం దొమ్మసంద్ర మునిరాజు, అణకనహళ్ళి కృష్ణప్ప, జగదీశ్ తదితరులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

బిజినెస్ కారిడార్‌కు మంత్రివర్గం ఆమోదం

బెంగళూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు బిజినెస్ కారిడార్‌ను 117 కిలోమీటర్ల మేర నిర్మించేందుకు మంత్రివర్గం అంగీకరించింది. గురువారం సీఎం సిద్దరామయ్య అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. అనంతరం డీసీఎం డీకే శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ బిజినెస్ కారిడార్ నిర్మించే విషయంలో రాజీ ఉండదన్నారు. రెండేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు. భూమిని కోల్పోయే రైతులకు నగదు పరిహారం, టీడీఆర్, ఎఫ్ఏఆర్ లేదా 35శాతం వాణిజ్యం, లేదా 40శాతం వసతి ప్రదేశంలో అనుబంధంగా భూమి కేటాయిస్తామన్నారు. డీ నోటిఫికేషన్ లేకుండానే పరిష్కారం చేయదలిచామన్నారు. పెరిఫెరల్ రింగ్‌రోడ్డును బిజినెస్ కారిడార్‌గా పేరు మార్చి 117 కిలోమీటర్ల మేర నిర్మించదలిచామన్నారు. తుమకూరు రోడ్డునుంచి ప్రారంభమై యలహంక, వైట్‌ఫీల్డ్, ఆనేకల్, ఎలక్ట్రానిక్ సిటీ, మైసూరు రోడ్డుకు కలిపేలా నిర్మిస్తామన్నారు. బెంగళూరు ఉత్తర భాగంలో 73 కిలోమీటర్లు కాగా మిగిలినదంతా దక్షిణ ప్రాంతమన్నారు. కాగా 16 అంశాలను ఆమోదించారు.

చీనీ టన్ను రూ.16 వేలు

అనంతపురం రూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): అనంత వ్యవసాయ మార్కెట్లో గురువారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా 16వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి, మార్కెటింగ్ శాఖ ఏడీ రాఘవేంద్రకుమార్ తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.8వేలు, సరాసరిగా రూ.10వేలు పలికాయన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 74 టన్నుల చీనీ కాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.

టపాస్ ఎప్పుడో..?

బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు భారీగా దరఖాస్తులు

- నేటికీ అనుమతి ఇవ్వని అధికారులు
- పండుగ దగ్గర పడుతుండటంతో టెన్షన్‌లో వ్యాపారులు
- లైసెన్సు ఇవ్వకనే బాణసంచా నిల్వలు



పుట్టపర్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జిల్లాలో బాణాసంచా తాత్కాలిక దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. వీటి జాబితాను ఆయా రెవెన్యూ డివిజన్ల నుంచి పట్టణ, మండల కేంద్రాలకు పంపారు. దీంతో ఆయా అధికారులు దరఖాస్తులతో పాటు కొన్నిచోట్ల స్థలాను సైతం పరిశీలించారు. ఇంతవరకు బాగానే ఉన్నా లైసెన్సుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోంది. పండుగకు కేవలం మూడు రోజులే ఉన్న నేపథ్యంలో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. బాణాసంచా దుకాణాల ఏర్పాటు అంశంపై జిల్లా వ్యాప్తంగా దరఖాస్తుదారులతో సమావేశం పెట్టాల్సి ఉన్నా దాని జాడ ఇంకా ఎక్కడ కనిపించడం లేదు.

అధికారుల చుట్టూ చక్కర్లు

దీపావళి పండుగ నేపథ్యంలో ప్రతి ఏటా కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుంది. వ్యాపారం లాభసాటిగా ఉండటంతో చాలామంది తాత్కాలిక లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రధానంగా హిందూపురం 91, కదిరి 53, ధర్మవరం 29, పెనుకొండ 14 , పుట్టపర్తి 12, కొత్తచెరువు 17, మడకశిరకు ఆరు దరఖాస్తులు వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 376 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే పండుగకు కేవలం మూడు రోజులే ఉన్నా ఎటూ తేల్చకపోవడంతో దరఖాస్తుదారులు అనుమతుల కోసం అధికారుల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. కొందరు టపాసులు వ్యాపారులు రింగుగా ఏర్పడి 'దుకాణాలు ఏర్పాటుకు ఎన్‌ఓసీలు వస్తాయి. మీరు ఏర్పాట్లు చేసుకోండి' అని భరోసా ఇస్తున్నట్లు సమాచారం. బాణసంచా వ్యాపారంలో లక్షల రూపాయల లాభం వస్తుందన్న ఆశతో అనుభవం లేకున్నా ఎక్కువ మంది పోటీపడి దరఖాస్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా గత ఏడాది కంటే ఈ ఏడాది భారీగా దరఖాస్తులు రావడంతో తీవ్ర పోటీ నెలకొంది. ప్రధానంగా హిందూపురం, కదిరిలో తీవ్ర పోటీ నెలకొంది. బాణసంచా లైసెన్సుల విషయంలో ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ దళారులు సైతం రంగంలో దిగి తమకు ఇవ్వాల్సింది ఇచ్చేస్తే దుకాణం పెట్టమని, లేదంటే పోటీపెడతామని బెదిరిస్తున్నారు. అలాగే తమకున్న పలుకుబడితో ముందుస్తుగా బాణసంచా నిల్వలు చేసి వారిపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పేరుతో దాడులు చేయిస్తున్నారు.

ఆ శాఖలు ఎస్ అంటేనే..

దీపావళి వచ్చిందంటే చాలు కొన్ని శాఖలకు ఏడాది పెద్ద పండగ వచ్చినట్లే. బాణసంచా దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తుల నుంచి అనుమతులు, దుకాణాల ఏర్పాటు దాకా భారీగా ఆమ్యామ్యాలు ఆయా శాఖలకు అందుతాయి. హోల్‌సేల్ నుంచి బాణసంచా వ్యాపారుల దాకా తలా ఇంత వసూలు చేసి కొన్ని శాఖలకు ముట్టజెప్పాల్సిందే. బాణసంచా దుకాణాల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులపై రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖలు సంయుక్తంగా పరిశీలించి, ఎన్ఓసీ ఇవ్వాల్సి ఉంటుంది. దరఖాస్తుదారులు శాఖల వారిగా చలానాలతో పాటు జీఎస్టీ చెల్లించాలి. అగ్నిమాపక శాఖ నుంచి వచ్చే ఎన్‌ఓసీని కలెక్టరేట్‌కు పంపితే, అక్కడి నుంచి సబ్ డివిజన్ వారీగా అనుమతు లు వెళ్తాయి. సబ్ డివిజన్ స్థాయిలో ఆర్డీఓ మండల స్థాయిలో తహసీల్దార్‌లు సంబంధిత టపాసుల వ్యాపారీకి విక్రయాలకు స్థలం మంజూరు చేస్తారు. హిందూపురం, ధర్మవరం, కదిరిలో టపాసుల దుకాణం ఏర్పాటు చేయాలంటే అంతసులుగా అనుమతి రాని పరిస్థితి ఉంది. ఓశాఖ ముందస్తుగానే దరఖాస్తుదారుల ముక్కుపిండి వసూళ్లు చేసి తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా జిల్లాలో టపాసులు నిల్వ చేసేందుకు లైసెన్సు కలిగిన గోదాములు హిందూపురం ప్రాంతంలో కొందరికే ఉన్నాయి. అయితే చాలా మంది వ్యాపారులు ఆయా పట్టణ, గ్రామాల్లో ఇళ్ల మధ్యనే టపాసులు నిల్వ చేస్తున్నారు. దీంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోననే ఆందోళన నెలకొంది.

అంతా పారదర్శకం

జిల్లాలో బాణసంచా దుకాణాలకు తాత్కాలిక లైసెన్సు మంజూరు విషయంలో అంతా పారదర్శకంగా సాగుతోంది. దుకాణాల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను ఆయా రెవెన్యూ డివిజన్ కార్యాలయాలకు పంపించాం. వారే అనుమతులు ఇస్తారు. ఈఅంశంపై జిల్లా కలెక్టర్ సమీక్ష చేసి ఆర్డీఓకు అప్పగించారు. సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదట అనుమతు లు ఇస్తారు. దుకాణాల ఏర్పాటుకు శుక్రవారంలోపు లైసెన్సులు ఇస్తాం.

- సూర్యనారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ డీఆర్వో

మామూళ్లు ఇస్తేనే రుణం !

పుట్లూరు ఐకేపీ కార్యాలయంలో అక్రమ వసూళ్లు
వడ్డీలేని రుణాలపై కొందరు సిబ్బంది చేతివాటం



పుట్లూరు ఐకేపీ కార్యాలయం



పుట్లూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మహిళాభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చే రుణాలకు కొందరు సిబ్బంది మామూళ్లు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని ఐకేపీ కార్యాలయంలో పని చేసే కొందరు మహిళల నుంచి అక్రమ వసూళ్లకు దిగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళా సంఘాలకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలను మంజూరుచేస్తోంది. ఒక్కో సంఘంలోని సభ్యురాలికి రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు రుణాన్ని మంజూరు చేస్తోంది. యానిమేటర్లు దరఖాస్తులను చూసి రుణం మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సీసీలకు బదిలీచేస్తారు. సంబంధిత అధికారి సంతకాలు పెట్టిన తర్వాత బ్యాంక్ అధికారులకు బదిలీచేస్తారు. కానీ ఇవన్నీ జరిగాక డబ్బుల కోసం మహిళా సంఘాల సభ్యురాళ్లను కొందరు సిబ్బంది వేధిస్తున్నట్లు సమాచారం. డబ్బులు ఇవ్వకపోతే గతంలో తీసుకున్న రుణాలు సరిగా కట్టలేదంటూ, మీకు ఇవ్వడం కుదరదంటూ సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నట్లు సమాచారం. డబ్బులు ఇస్తే మాత్రం తొందరగా మంజూరు చేస్తున్నట్లు తెలిసింది. మండల వ్యాప్తంగా 45సంఘాల్లోని 114మంది సభ్యురాళ్లకు త్వరలో రూ.60.3లక్షల రుణాలను మంజూరు చేయనున్నట్లు సమాచారం.

కొందరు అధికారుల ఇష్టారాజ్యం

సంఘాల్లోని సభ్యురాళ్లకు పాతబకాయిల పేరిట రుణాలు ఇవ్వలేదన్న విమర్శలు ఉన్నాయి. కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రుణాలు మంజూరు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రుణాలు మంజూరుచేస్తే ఒక్కో సభ్యురాలి నుంచి రూ.ఐదారు వందలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై ఐకేపీ ఏపీఎం వెంకటరామిరెడ్డిని వివరణ కోరగా తమ కార్యాలయంలో అలాంటివి జరగవని, తమ దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రధాని సభలో అనంత నేతల సందడి

- హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు



సభాప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేలు సునీత, సింధూర, శ్రావణిశ్రీ



అనంతపురం ఎమ్మెల్యే, ఇతర నేతలు



అనంత జిల్లా అధ్యక్షుడు, అనంతపురం ఎంపీ, నాయకులు

అనంతపురం క్రైం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో జరిగిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సభలో అనంత ప్రజాప్రతినిధులు సందడి చేశారు. గురువారం కర్నూలు జిల్లాలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభ నిర్వహించగా... జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. హిందూపురం, అనంతపురం ఎంపీలు బీకే పార్థసారధి, అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ అనంత జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, రాప్తాడు, అనంతపురం, శింగనమల, పుట్టపర్తి ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, పల్లె సింధూరారెడ్డి, టీడీపీ నేతలు పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో రాప్తాడు ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ... కూటమి పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ప్రధాని మోదీ, సీఎం ప్రసంగాలు స్ఫూర్తి నింపాయన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ... డబుల్ ఇంజిన్ సర్కారుతో ఏపీలో జెట్ స్పీడ్‌తో అభివృద్ధి జరుగుతోందన్నారు. దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు వరం అన్నారు. విశాఖకు వచ్చిన గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీ దేశంలోనే ఐకాన్‌గా నిలుస్తుందని ఆయన తెలిపారు. ప్రధాని సహకారంతో ఏపీకి మరిన్ని అద్భుతమైన ప్రాజెక్టులు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఆరెకటిక కార్పొరేషన్ చైర్మన్ హరికృష్ణ, నాయకులు రాయల్ మురళి, వెంకటప్ప, ప్రసాద్ పాల్గొన్నారు.

నమో..జోష్



ప్రధాని సభకు ముస్లిం మహిళలు



సభకు వేలాది బస్సులు ఇలా...



మోదీతో చంద్రబాబు, పవన్











'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరిట కర్నూలులో గురువారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన విజయవంతమైంది. శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం ఆయన తిరిగి కర్నూలుకు చేరుకున్నారు. ప్రధానితో పాటు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ రావడంతో కూటమి శ్రేణులు భారీగా తరలివచ్చాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో సభాప్రాంగణం నిండిపోయింది. ఓర్వకల్లు మండలం కర్నూలు-నంద్యాల జాతీయ రహదారి పక్కన నన్నూరు రాగమయూరి వెంచర్‌లో ఏర్పాటు చేసిన ప్రధాని సభకు దాదాపు 3 లక్షల మందికి పైగా ప్రజలు తరలివచ్చారు. వేలాది వాహనాల్లో తరలి రావడంతో కర్నూలు కిక్కిరిసిపోయింది. ఇక సభావేదిక వద్ద తెలుగుదేశం పార్టీ యువత కదనోత్సాహం... జనసైనికుల ఆనందం.. బీజేపీ శ్రేణుల కోలాహలం.. వెరసి ప్రధాని సభ సూపర్ సక్సెస్ అయింది.

- కర్నూలు, ఆంధ్రజ్యోతి



సభలో ఉప్పొంగిన దేశభక్తి



సభలో టీడీపీ మహిళా నేతలు





శివాజీ స్ఫూర్తి కేంద్రంలో మోదీ



పొలాల వెంబడి పరుగులు



ఆహ్లాదకరమైన పచ్చనిచెట్ల మధ్య ఉన్నత పాఠశాల


ఆ ప్రాంగణంలోకి వెళ్లగానే ఓ ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది. చుట్టూ పచ్చని చెట్లు, అందమైన పూల మొక్కలతో అది ఓ ఉద్యానవనాన్ని తలపిస్తుంది. రణగొన ధ్వనులు లేని పరిశుభ్రమైన ఆ ప్రాంతం ఓ ఆశ్రమంలా అగుపిస్తుంది. అదే మధూడి ఉన్నత పాఠశాల. ఇక్కడి ఉపాధ్యాయులు అద్భుతమైన టీచింగ్ టెక్నిక్‌లు ఉపయోగిస్తు, ప్రయోగ పద్ధతిలో పాఠాలు బోధిస్తున్నారు. విద్యార్థులు మానసికంగా దృఢత్వం, ప్రశాంతత పొందడానికి యోగా శిక్షణ సైతం ఇస్తున్నారు. వీటి ఫలితమే గత కొన్నేళ్లుగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత. ఇంతటి విజయం ఒక రోజు, నెల, ఏడాదిలో సాధ్యం కాలేదు. దీని వెనుక కొన్నేళ్ల అకుంఠిత శ్రమ ఉంది. ఆ కథాకమామిషు ఇలా..

అక్షరాల హరివిల్లు

- పరిశుభ్ర వాతావరణంలో బోధనాభ్యసనం
- సాంకేతిక పద్ధతులతో విద్యార్థులకు ప్రత్యక్షానుభూతి
- పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధి

పచ్చని చెట్లతో అలరిస్తున్న మధూడి జడ్పీహెచ్ఎస్





పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహం, పాఠశాల ఆవరణలో చదువుకుంటున్న విద్యార్థులు

అగళి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని మధూడి గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాల ఉత్తమ విద్యాబోధనకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన సాగుతున్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 421మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో విలువలు, క్రమశిక్షణతో విద్యను నేర్పుతున్నారు. డిజిటల్ తరగతులు, లైబ్రెరీ మ్యాగజైన్లు, ప్రతి తరగతి గదిలో ఐఎఫ్‌పీ (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్)తో బోధన ఈ పాఠశాల ప్రత్యేకతలు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇక్కడి పిల్లలు అభ్యసిస్తున్నారు. ఉపాధ్యాయులు నల్లబల్లలకు బదులు డిజిటల్ బోర్డుపై బోధన చేస్తున్నారు. పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అవార్డుతో గుర్తింపు

మధూడి జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధిలో గతంలో పనిచేసిన ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ కృషి ఎంతో ఉంది. పాఠశాల, విద్యార్థుల అభివృద్ధిలో ఆయన ఎంతో శ్రమించారు. దీన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుతో సత్కరించింది. పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యార్థులకు కంప్యూటర్లు, మధ్యాహ్న భోజనం తినడానికి డైనింగ్‌హాల్ ఏర్పాటు చేశారు. గతంలో పని చేసిన హెచ్ఎం సుధాకర్ ఒరవడిని గతనెలలో ఉద్యోగ విరమణ పొందిన హెచ్ఎం దాసేగౌడ్ కొనసాగించారు. ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎంఎస్ ప్రభురాజు కూడా పాత హెచ్ఎంల పంథానే కొనసాగిస్తున్నారు.



పాఠశాల ఆవరణలో యోగా చేస్తున్న విద్యార్థులు

ప్రాథమికోన్నత పాఠశాల నుంచి..

మధూడి పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాలగా ప్రారంభమై 1973లో జడ్పీ ఉన్నత పాఠశాలగా రూపాంతరం చెందింది. పాఠశాలలో ఐఎఫ్‌పీ ప్యానల్ ద్వారా విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారు. డిజిటల్ తరగతుల బోధనకు ఇక్కడ పని చేస్తున్న 12మంది ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ పొందారు. తద్వారా వివిధ పాఠ్యాంశాల బోధనలో ఐఎఫ్‌పీ చానల్‌ను ఉపయోగిస్తున్నారు. ప్రత్యక్షానుభూతితో విద్యార్థులు పాఠ్యాంశాలను చక్కగా అర్థం చేసుకోగలుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రంలో ప్రయోగాలు, ఖగోళ, భౌగోళిక మార్పులు వంటి పాఠాల బోధనలో ఐఎఫ్‌పీ చానల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతోందని ఉపాధ్యాయులు తెలిపారు. ఉత్తమ విద్యాబోధనతో ప్రతి ఏడాది ఈ పాఠశాల విద్యార్థులు ఎన్ఎంఎస్ స్కాలర్‌షిప్ సాధిస్తున్నారు. ఇన్ని సానుకూలతల మధ్య ఏడాదికేడాదికి ఇక్కడ విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఈ ఏడాది కూడా వివిధ ప్రైవేట్ పాఠశాలల నుంచి 70 మంది విద్యార్థులు చేరారు.

పచ్చదనం.. పరిశుభ్రత

పాఠశాల ఆవరణమంతా చాలా పరిశుభ్రంగా ఉంటుంది. చుట్టూ పరుచుకున్న పచ్చదనంతో మనసుకు ఆహ్లాదంగా అనిపిస్తుంది. ఇలాంటి వాతావరణంలో గత రెండేళ్ల నుంచి ప్రతి శుక్రవారం విద్యార్థులకు యోగా నేర్పుతున్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, సిద్దలింగప్ప విద్యార్థులకు యోగా నేర్పుతున్నారు. పచ్చదనం కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో మొక్కలు ఏపుగా పెరిగి వృక్షాలయ్యాయి.

ప్రయోగాలతో ప్రత్యేక అనుభూతి



ల్యాబ్‌లో ప్రయోగాల ద్వారా కష్టమైన విషయాలను సరళీకృతం చేసి బోధిస్తున్నాం. ప్రయోగాలు చేయ డం ద్వారా విద్యార్థులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుంది. క్రమశిక్షణ, పరిశుభ్రత గురించి ప్రత్యేకంగా బోధిస్తున్నాం. విలువలతో కూడిన విద్యనందిస్తూ విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నాం.

- వీరేష్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు

మూడేళ్లుగా వందశాతం




ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలను, విద్యార్థులను అని విధాలా అభివృద్ధి చేస్తున్నాం. పూర్వ విద్యార్థుల సాయంతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. సాంకేతిక విలువలు జోడించి విద్యను బోధిస్తుండటంతో విద్యార్థులు ఆసక్తిగా పాఠ్యాంశాలను నేర్చుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇక్కడ విద్యాబోధన సాగుతోంది. గత మూడేళ్లుగా పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాం. ఇదంతా బోధనా సిబ్బంది సహకారం, విద్యార్థులు క్రమశిక్షణతోనే సాధ్యమైంది.

- ఎంఎస్ ప్రభురాజు, హెచ్ఎం

మద్యం ఇక సురక్షతం ..!

- సురక్ష యాప్‌తో నకిలీ, కల్తీ మద్యానికి చెక్
- కొన్నచోటే వినియోగదారుడు పరిశీలించవచ్చు
- స్కాన్ చేయగానే బాటిల్ చరిత్ర ప్రత్యక్షం






సురక్ష యాప్ ద్వారా బాటిల్‌ను స్కాన్ చేస్తున్న అధికారులు, ప్రభుత్వం రూపొందించిన సరికొత్తయాప్

అనంతపురం క్రైం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన మద్యమే వినియోదారుడికి చేరాలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కొన్న వెంటనే దుకాణం వద్దే మద్యం చెక్ చేసుకునేందుకు వీలు కల్పించింది. ఈక్రమంలోనే ఓ సరికొత్త యాప్‌ను తీసుకువచ్చింది. దీని ద్వారా వినియోగదారుడు తాను కొనే మద్యం అసలైందా...లేక నకిలీదా అనే విషయం అక్కడికక్కడే తెలిసిపోతుంది. యాప్ ద్వారా స్కాన్ చేస్తే చాలు తాను కొన్న లిక్కర్ బాటిల్ సమస్త వివరాలు కస్టమర్ కళ్ల ముందు కనిపించేలా ఈ యాప్‌ను రూపొందించారు. దాని ధర..? ఎక్కడ తయారైంది...?, ఏ బ్రాండ్..? ఏ డిపో నుంచీ సప్లై చేశారు..? ఇలా అన్ని వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. ఇదే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్. విపక్షాలు చేస్తున్న నకిలీ మద్యం గగ్గోలుకు, ఇతర ప్రశ్నలకు ఈ యాప్ సమాధానం చెప్పనుంది. ఇది అటు కస్టమర్లు తాము తాగే లిక్కర్ నాణ్యతను తెలుసుకునేందుకు, రిటైల్ దుకాణదారుల అమ్మకాలు తెలుసుకోడానికి ప్రభుత్వం దీన్ని తీసుకొచ్చింది.

సులభంగా వాడొచ్చు

ఎవరైనా ఈ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను సులభంగా వాడొచ్చు. కస్టమర్లు తమ ఆండ్రాయిడ్ ఫోన్లలోని ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి.





విస్కీ బాటిల్, స్కాన్ చేసిన తర్వాత ఆ బాటిల్ వివరాలు

యాప్ ఇన్‌స్టాల్ అవగానే కస్టమర్, రిటైలర్ ఆప్షన్లు చూపుతుంది. కస్టమర్ ఆప్షన్ ఎంపిక చేయాలి. తర్వాత కస్టమర్లు తాము కొనుగోలు చేసే బాటిల్‌పై ఉన్న హీల్ స్టిక్కర్(హాలోగ్రామ్)ను యాప్‌లోని స్కానర్ ద్వారా స్కాన్ చేయగా...కింద సెక్యూరిటీ కోడ్(క్యాప్చా)ను ఎంటర్ చేయగానే ఆ బాటిల్ వివరాలు అన్నీ ప్రత్యక్షం అవుతాయి. ముఖ్యంగా ఆ మద్యం బ్రాండ్ పేరు, ఆ బాటిల్ ఎంఎల్ సైజ్, బ్యాచ్ ఐడీ, దాని ఎమ్మార్పీ , తయారు చేసిన కంపెనీ లోకేషన్ వివరాలు, తయారు చేసిన తేదీ, టైం, అది ఏ లిక్కర్ డిపో నుంచీ సైప్లె చేశారు..? ఏ రిటైల్ దుకాణంలో అమ్మకానికి అందుబాటులో ఉంది...? ఈ వివరాల్లో క్షణాల్లో తెలిసిపోతాయి. ఒక వేళ స్కాన్ చేసినా వివరాలు నాట్ ఫౌండ్ అని లేదా ఇన్‌వ్యాలీడ్ స్టాక్ అని వస్తే....అది నకిలీ మద్యంగా భావించవచ్చు. కస్టమర్లు ఫిర్యాదు చేయకుండానే ఆ వివరాలు ఎక్సైజ్‌శాఖ దృష్టికి వెళ్తాయి. ఈ యాప్ వల్ల కస్టమర్లు నకిలీ, కల్తీ మద్యం పాలు కాకుండా తమను తాము కాపాడుకునేందుకు వీలవుతుంది.

పారదర్శకతకు నిదర్శనం

ఉమ్మడి జిల్లాలో ప్రతి నెలా దాదాపు రూ. 160 కోట్ల నుంచీ రూ. 165 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఇందులో అనంతపురం జిల్లాలో రూ.100 కోట్ల వరకూ అమ్మకాలు జరుగుతుంటే మిగతా అమ్మకాలు శ్రీసత్యసాయి జిల్లాలో జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లిక్కర్ 2.40 లక్షల కేసులు, బీర్లు లక్ష నుంచి 1.10 లక్షల కేసులు వరకూ విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా కస్టమర్లు తాము కొంటున్న లిక్కర్ నాణ్యతను తెలుసుకోవచ్చు. రిటైల్ దుకాణాదారులు సైతం లిక్కర్ బాటిళ్లను ఈ ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి అమ్మల్సి ఉంటుంది. రిటైల్ దుకాణాల్లో ఎంత మేరకు విక్రయాలు చేశారో....ఎన్ని బాటిళ్ల స్కాన్ చేశారు..? చూసి...స్కాన్ చేసిన బాటిళ్ల మేరకే వాళ్లకు లిక్కర్ డిపోల నుంచీ సప్లై చేస్తారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ యాప్ ఎక్సైజ్ శాఖలో పారదర్శకతకు నిదర్శనంగా నిలవనుంది.

ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



మద్యం అమ్మకాలపై ప్రభుత్వం, సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రస్తుతం ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ద్వారా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మద్యం దుకాణాలు, బార్లలో నకిలీ మద్యం అమ్ముతు న్నారనే వదంతులు ఎవరూ నమ్మవద్దు. కొందరు పనికట్టుకుని దుష్ప్ర చారం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎక్సైజ్ సురక్ష యాప్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చింది. కస్టమర్లు దీన్ని మొబైల్స్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని వినియోగించుకోవచ్చు. ఇది చాలా సులభవంతం, వేగవంతమైంది.

- నాగమద్దయ్య, డిప్యూటీ కమిషనర్, ఎక్సైజ్, ప్రొహిబిషన్‌శాఖ, ఉమ్మడి అనంతపురం జిల్లా

రోడ్డు ప్రమాదంలో ఫొటోగ్రాఫర్ మృతి



షేక్ దాదుబాషా (ఫైల్)

ఆస్పరి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా ఆస్పరి మండలం నగరూరు బస్ స్టాప్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతపురం నగరానికి చెందిన షేక్ దాదుబాషా(36) మృతిచెందారు. సీఐ గంగాధర్ తెలిపిన మేరకు, షేక్ దాదుబాషా పొటోగ్రాఫర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అనంతపురం నుంచి ఆదోనికి బైక్‌పై వెళుతుండగా నగరూరు బస్టాప్ సమీపంలో గుంతను తప్పించబోయి అదుపుతప్పి కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. దాదుబాషా భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.